తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
25 మార్చి 2026
పేజీలు - 8



# ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

**గోవిందరావుపేట (జనం సాక్షి) :** ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కృత నిశ్చయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోవిందరావుపేట్ లో జరుగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోని భాగంగా, స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలు స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని, ఈ క్యాంపు లలో గర్భిణీ స్త్రీలు, శిశు వులు, కిషోర బాలికలు వృద్ధుల ఎక్కువ సంఖ్యలో వచ్చి వైద్య సేవల పొందాలని పిలుపుని చ్చారు. వైద్య సేవల కొరకై వచ్చిన రోగులను, వారికి అందుతున్న వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు. అక్కడి రోగులు అందుతున్న వైద్య సేవ పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఆయుష్ వైద్య సేవలు కూడా కావాలని కలెక్టర్ ను కోరారు. కేంద్రంలోని ల్యాబ్ టెక్నీషియన్ గదిని పరిశీలించి ప్రతిరోజు రోగులకు ఎటువంటి రక్త పరీక్షలు చేస్తున్నారని మిగతా 7లో..

# క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి , మార్చి 24, (జనంసాక్షి) :** క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధాకర్ నాయక్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని తెలిపారు. 100 రోజుల పాటు క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, తెమడ పరీక్ష, ఎక్స్ రే తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని గుర్తించవచ్చని, సరైన సమయంలో చికిత్స అందించినట్లయితే పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో పరీక్షలు, చికిత్స, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు అయినట్లయితే వ్యాధి నివారణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. క్షయ ప్రభావిత ప్రాంతాలలో 14 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం జరుగుతుందని, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, పోషకాహార లోపం, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను గుర్తించడం ద్వారా క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని, ప్రజలు సొంత ఆలోచనతో మందులు వినియోగించకూడదని, ప్రజల సౌకర్యార్థం జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని, వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వినియోగించాలని తెలిపారు. క్షయ వ్యాధి నివారణలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు తప్పనిసరిగా వైద్యుల సూచన ప్రకారం మందులను వినియోగించాలని, వ్యాధి నయం అయిన తరువాత వైద్య పరీక్షల నివేదిక అనంతరం వైద్యుల సూచన మేరకు మాత్రమే మందుల వినియోగం ఆపాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు కీలు ఫౌండేషన్ ద్వారా డా. రాజ్ కిరణ్ సంస్థ ద్వారా న్యూట్రిషన్ కిట్లను అందించడం జరిగిందని, ఈ కిట్లు వినియోగించడం ద్వారా వ్యాధిని ఎదుర్కొనవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిశ్చయ భూషణ్ యోజన క్రింద ప్రతి నెల 1 వేయి రూపాయలు పోషణ మధ్యము మిగతా 7లో..

# స్థల దురాక్రమాన్ని సహించేది లేదు

- బాధితురాలు సాధుల సౌందర్య
- అండగా నిలిచిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం....





**మంగపేట మార్చి 24(జనంసాక్షి) :** తాము కష్టార్జితం చేసి సంపాదించుకున్న స్థలాన్ని ఇలా అన్యాయంగా కొందరు టిడిపి నాయకులు దురాక్రమణ చేసి మా స్థలంలో టిడిపి గద్దె ను నిర్మించడం అన్యాయమని బాధితురాలు సాదుల సౌందర్య కన్నీటి పర్యంతమయ్యారు. మంగళవారం సౌందర్య కబ్జాకు గురైన తన స్థలంలో పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన సాదుల ప్రసాద్ మండల కేంద్రంలోని గంపోనిగూడెం సర్వే నెంబర్ 143 లో ఎక్కడి శేషారెడ్డి వద్ద 3 గుంటల స్థలాన్ని 15 సెప్టెంబర్ 1993 లో కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కానీ కొందరు టిడిపి నాయకులు తమ దుర్బుద్ధిని చూపి మా స్థలాన్ని కబ్జా చేసి అందులో టిడిపి గద్దె నిర్మాణాన్ని చేపట్టి తమ సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు చేయడం సరైనది కాదని తాము కాయ కష్టం చేసుకుని కొనుక్కున్న స్థలాన్ని ఇలా అక్రమంగా బెదిరింపులకు పాల్పడుతూ భూ అక్రమనకు తెరలేపడం సరైంది కాదని బాధితురాలు సాదుల సౌందర్య బోరునవిలపించారు.

**బాధితురాలికి అండగా నిలిచిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం...**

సాదుల ప్రభాకర్ కు చెందిన స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే సహించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల కన్వీనర్ గాదె శ్రీనివాసచారి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి బాధితురాలు సాదుల సౌందర్యకు తెలంగాణ ఉద్యమకారుల సంఘం తరఫున అండగా ఉంటామని తెలిపారు. సాదుల ప్రభాకర్ స్థలంలో వెంటనే టిడిపి గద్దెను తొలగించాలని లేనిపక్షంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల కన్వీనర్ గాదె శ్రీనివాసచారి, మండల కో కన్వీనర్ ఈదునూరి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కుంట ఏడుకొండలు, సీనియర్ నాయకులు పప్పు వెంకటరెడ్డి, చిలకమర్రి రాజేందర్, గూడ వాసుదేవ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, తక్షణం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం మహాముత్తారం మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అపరిశుభ్రతగా ఉంటే పరిసరాల్లోకి విష జంతువులు వచ్చే అవకాశం ఉన్నందున, విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. అందువల్ల తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశుభ్రంగా మార్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేపట్టిన పారిశుద్ధ్య పనుల మిగతా 7లో..

## ఘనంగా హనుమాన్ మాల స్వాములకు భిక్షా కార్యక్రమం



**కాళేశ్వరం, మార్చి 25 , (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్య క్షేత్రమైన కాళేశ్వరంలో ఉన్న వీర హనుమాన్ ఆలయంలో గ్రామానికి చెందిన ఆరుట్ల శ్రీ విష్ణువీణ -- భాస్కర చార్యులు దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తి, సేవా భావంతో హనుమాన్ మాల ధారణ చేసిన స్వాములకు భిక్షా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆలయ అర్చకులు మాడుగుల బాపు శర్మ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది హనుమాన్ మాల స్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాయి. భజనలు, హనుమాన్ నామస్మరణల మధ్య భక్తి వాతావరణం నెలకొంది. స్వాములు శ్రద్ధాభక్తులతో భిక్షను స్వీకరించి ప్రసాదం తీసుకున్నారు. కార్యక్రమం నిర్వహణలో గ్రామస్థులు, యువకులు సేవా భావంతో సహకరించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తిని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఆరుట్ల శ్రీ విష్ణువీణ - భాస్కర చార్యులు దంపతులను, అలాగే సేవలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ భక్తులు అభినందించారు.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**సారంగాపూర్, (జనంసాక్షి):** మండల కేంద్రంలో చించోలి బి గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు అనంతరం గ్రామంలోని ఎవడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయన్న, డీఈవో దర్శనం భోజన్న, ఎంపీడీవో ఎంపీడీవో లక్ష్మి కాంతారావు, ఎంఈఓ మహేందర్, ఏపీవో మంజుల,టిఎ ,పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## లక్ష కనకాంబర పూలతో భద్రకాళి అమ్మవారికి అర్చన

**వరంగల్ ఈస్ట్, (జనంసాక్షి):** శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహటరీత్సవములు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఆరవ రోజు కార్యక్రమాలలో మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేషజపహటరీ మార్చ నాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష కనకాంబర పూలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ రోజు లక్షపుష్పార్చన కార్యక్రమానికి శ్రీ పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్- కృష్ణవేణి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రవణ కుమార్ రెడ్డి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# క్షయ రహిత జిల్లా కోసం కృషి చేద్దాం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**ఆత్మకూరు, (జనంసాక్షి):** హనుమకొండ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. హై రిస్క్ ఉన్న గ్రామాలలో స్క్రీనింగ్ పరీక్షల నిర్వహించాలని అన్నారు. వంద శాతం స్క్రీనింగ్ పరీక్షలు జరగాలన్నారు. టీబీ బారిన పడిన వారికి ప్రభుత్వంతో ప్రైవేట్ ఆస్పత్రులు, ఉద్యోగుల నుండి పౌష్టిక ఆహారం కలిగిన న్యూట్రిషన్ కిట్లను అందజేయడం అభినందనీయమన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ కీలకపాత్రను పోషించాలన్నారు. వచ్చే ఏడాది ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నాటికి హనుమకొండ జిల్లాను టీబీ ముక్త్ జిల్లాగా చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని, అందుకు కృషి చేయాలని కోరారు. టిబి వ్యాధి లక్షణాల బారిన పడి నిర్ధారణ అయిన వారు ఆరు నెలలపాటు సరైన మందులు, పౌష్టిక ఆహారం




తీసుకున్నట్లయితే వ్యాధి నుంచి కోలుకోవచ్చని అన్నారు. అందరూ ఆలోచించి కలిసి పనిచేస్తే టీబీ నివారించవచ్చునని పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో వంద శాతం స్క్రీనింగ్ చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో టీబీ నియంత్రణకు కృషి చేస్తామని అధికారులు, ప్రజలతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా 630 మంది టీబీ చికిత్స తీసుకుంటున్న వారికి న్యూట్రి షన్ కిట్స్ అందించిన ఆదిత్య హాస్పిటల్,ఇండియన్ రెడ్ క్రాస్ ,చక్రవర్తి హాస్పిటల్,ప్రతిమ రిలీఫ్ , ప్రశాంతి హాస్పిటల్,శ్రీ చక్ర ఆస్పత్రుల వారికి, అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించి ఇతరులు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలన్నారు. టీబీ చాంపియన్‌లు, టీబీ నియంత్రణలో కృషిచేసిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి, డిప్యూటీడిఎంహెచ్ ఓ డా.ప్రదీప్ రెడ్డి,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,ప్రోగ్రామ్ అధికారులు డా.శ్రీనివాస్, డా.రుబీనా,మెడికల్ ఆఫీసర్ డా.స్పందన,జిల్లా మాస్ మీడియా అధికారి స్థానికులు పాల్గొన్నారు.

# గాలికుంటువ్యాధి టీకాల ప్రచార రథం ప్రారంభించిన

## జిల్లా గ్రంథాలయ చేర్మన్, సర్పంచ్ హసీనా భాను

- పసువుల ఆరోగ్యాని కాపాడే అందుకు గాలికుంటు వ్యాధి టికాలు వేయించుకోవాలి
- పసువైద్యాదికారి రాజబాబు

**మహదేవపూం (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్యశాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలపై అవగాహన కల్పించే ప్రచార రథాన్ని భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు. మహదేవపూర్ సర్పంచ్ హసీనాభాను జెండా ఊపి ప్రారంభించారు. ఈనేల 24 . 25 తేదీలలో మహదేవపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రచార రథం ద్వారా రైతులకు అవగాహన కల్పించ బడుతుంది. ఈ కార్యక్రమంలో పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి పెంపు, వ్యాధి నివారణ వంటి అంశాలపై వివరంగా చైతన్యం కల్పించబడుతుంది. మహదేవపూర్ మండలంలో సుమారు 12,000 పశువులకు టీకాలు వేయడం ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని గ్రామాలలో టీకాకరణ నిర్వహించడం జరుగుతుందని పసువైద్యాదికారి రాజబాబు అన్నారు. గాలికుంటు ఒక వైరల్ వ్యాధి. ఇది ముఖ్యంగా ఆవులు,ఎద్దులు, మేకలు, గొర్రెలలో వ్యాపించి, నోరు, కాళ్లు, చనుమొనలపై గాయాలు కలిగిస్తుంది. దీని వల్ల పాల ఉత్పత్తి గణనీ



యంగా తగ్గిపోవడంతో పాటు, రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుంది.కాబట్టి ప్రతి పశువుకు నిర్దిష్ట కాలంలో టీకా వేయడం అత్యంత ఉపయోగకరమని అన్నారు. ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్. మాట్లాడుతూ.. గాలి కుంటు వ్యాధి పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు రైతులకు ఆర్థిక నష్టాన్ని కలిగిస్తాయి. ప్రభుత్వం చేపట్టిన ఈ టీకాల కార్యక్రమాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలి. అన్ని గ్రామాల్లో 100 శాతం టీకాలు జరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలన్నారు. గ్రామంలోని ప్రతి పాడి రైతులకు ఈ గాలికుంటు టీకాల కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకుంటాం. పశువుల ఆరోగ్యం కాపాడడం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుంది. గ్రామస్థులు అందరూ అవగాహన కలిగి టీకాలు వేయించుకోవాలి. ఈనేల 24 నుండి మహదేవపూర్, బ్రాహ్మణపల్లి, బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, బేగ్లూర్, సురారం, ఎంన్కపల్లి, అంబటిపల్లి, పెద్దంపేట గ్రామాలు. ఇంచార్జి ఆఫీసర్ కె. నాగభూషణం, ఈనేల 25న ఎడపల్లి, కుదురు పల్లి, కాళేశ్వరం, మెట్పల్లి, మద్దులపల్లి,పల్గుల .చంద్రుపల్లి, అన్నారం, మహదేవపూర్ గ్రామాల ఇంచార్జి ఆఫీసర్ ఎమ్. తిరుపతి, జె.వి.వో, ప్రతి గ్రామంలో నిర్ణయించిన సమయానికి ప్రచారరథం చేరుకొని రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడునని డాక్టర్ రాజబాబు గౌడ్, తేలిపారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది నాగభూషణం, లావణ్య పాల్గొన్నారు.

# అగ్నివీర్ పథకంపై భైంసా డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

**నిర్మల్ బ్యూరో, (జనంసాక్షి)** భైంసా పట్టణంలోని గోపాల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అగ్నివీర్ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో దేశ సేవ భావన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ బుచ్చయ్య మాట్లాడుతూ అగ్నివీర్ వంటి పథకాలు యువతకు మంచి అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్



డా.రఘునాథ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. రవి కుమార్ మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో కీలక పాత్రపై వివరించారు. డా. ఎం. శంకర్ అగ్నివీర్ పథకంపై ప్రజెంటేషన్ ఇచ్చి అర్హతలు, ఎంపిక విధానం, శారీరక ప్రమాణాలు వంటి అంశాలను వివరించారు. అధ్యాపకులు డా. భీమా రావు, రాజు సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
- భూపాలపల్లిలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. అర్రివ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఎస్పీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, డ్రైవర్ల కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, వారి ప్రాణ భద్రతను కాపాడడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. డ్రైవర్లు తమ కంటి చూపును నిరంతరం పరీక్షించించుకుని అవసరమైన చికిత్స పొందాలని సూచించారు. ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో డ్రైవర్లు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్‌టేకింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు. అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. కంటిచూపు సరిగా లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతుందని, రోడ్డుపై సూచనలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి డ్రైవర్ తన భద్రతతో పాటు తన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హన్మకొండకు చెందిన శరత్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 300మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన వారికి ఎస్పీ కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డిఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి మా లక్ష్యం

సర్పంచ్ బండారి నర్సింగం



**మల్హర్, (జనంసాక్షి):** పెద్దతుండ్ల గ్రామంలో ప్రజాప్రభుత్వం మహిళల అభివృద్ధి ధ్యేయంగ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా పెద్దతుండ్ల కేంద్రాన్ని ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారి నర్సింగశీ మాజీ ఎంపీపీ చింతల పల్లి మలహర్ రావు పాక్స్ మాజీ చైర్మెన్ ఇప్ప మొండయ్య, ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, తాటికొండ కేశవచారి,పింగళి వంశీ ,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మాజీ సర్పంచ్ రాజునాయక్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు రాజసమ్మయ,కిషన్ నాయక్ గ్రామ పెద్దలు జక్కుల వెంకటస్వామి, బియ్యని కుమార్,జంబోజు రవీందర్. నరేష్, గంగుల రమేష్, పాలెం శ్రీనివాస్, అంజి మండల ఏపీఎం హనుమంత్ రావు, మండల ఇంచార్జి తెప్పల రజిత, సిఏలు మహేష్ అలాగే గ్రామ మహిళలు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు షీ టీం అవగాహన కార్యక్రమం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని అబ్దుల్ కలాం పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ హసన్, షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్సై భిక్కలాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై భిక్కలాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ భద్రతపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రభావాలు, అధికంగా మొబైల్ ఉపయోగించడం వల్ల చదువుపై పడే ప్రభావం, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించడంతో పాటు వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యతను తెలియజేశారు. కానిస్టేబుళ్లు స్వప్న, రజని, వరలక్ష్మి, దినేష్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఆత్మరక్షణ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ బాలికలు ధైర్యంగా తమ సమస్యలను బయట పెట్టాలని, షీ టీమ్ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని తెలిపారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్...

**చెన్నారావుపేట, మార్చి 24 (జనంసాక్షి):** ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను సద్వినియోగం చేసుకోవాలని జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, జల్లి పశువైద్యాధికారి నందికొండ హరీష్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని జల్లి గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల పెంపకం దారులు ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను తమ పశువులకు తప్పకుండా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కృష్ణవేణి, సునీత, గోపాలమిత్ర లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం



**ఖానాపూర్ మార్చి 24 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదలను స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడారు. రైతు భరోసాతో రైతుకు ఆర్థిక బలం చేకూరుతుందని రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజిద్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొనికేని దయానంద్, షబీర్ పాషా, పట్టణ శాఖ అధ్యక్షుడు, 7వ వార్డు కౌన్సిలర్ నిమ్మల రమేష్, 11వ వార్డు కౌన్సిలర్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, పి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ ఆమంద శ్రీనివాస్ లతోపాటు నాయకులు చెట్టి శ్యామ్ మోహన్ రావు, గౌర్రె గంగాధర్, జహీర్, జన్నారపు శంకర్, నేత శ్యామ్, చింతపండు రవి, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

పిలుపునిచ్చిన సిపిఐ నాయకులు



**రామకృష్ణాపూర్, (జనంసాక్షి):** భగత్ సింగ్ ఆశయ సాధనకు నేటితరం యువత కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటియూసి కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95 వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడలిలో కాగడాల ప్రదర్శన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించాలని అనాటి యువకులను చైతన్యం చేసి ఇంగ్లీష్ పాలకుల గుండెల్లో రైళ్ళను పరిగెత్తించిన ఘనత భగత్ సింగ్ కే దక్కిందన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశం కోసం ఉరికోయ్యను ముద్దాడి యావత్ భారత్ ప్రజలకు మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్ప కాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, మొండి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలు ఓవైపు అక్రమ అరెస్టులు మరోవైపా

బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ




**శాయంపేట, మార్చి 24 (జనంసాక్షి):** బిఆర్ఎస్వి నాయకులు అసెంబ్లీ ముట్టడి కి పిలుపునివ్వగా రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టును నిరసిస్తూ,ఇంత భయం ఎందు కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చినోళ్ళకు కనీస గౌరవం లేకుండా పోతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తానన్న హామీ లు గౌరవ వేతనం, ఇంటి స్థలం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, 420 హామీలు ఇచ్చి ,ఆరు గ్యారెంటీలని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రెండున్నర సంవత్సరాలు అవుతున్న కూడా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా బిఆర్ఎస్వి నాయకులను, తెలంగాణ ఉద్యమకా రులను అక్రమ అరెస్టులు చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రకటించి ,జాబ్ క్యాలెండర్ ని విడుదల చేయాలని అన్నారు.రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ,రేవంత్ సర్కార్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఏ వర్గానికి కూడా సరైన న్యాయం చేస్తా లేదని తెలిపారు.

## నవోదయ ప్రవేశ ఫలితాల్లో అర్హత సాధించిన పాపాని సాక్షిత్ రామ్



**గూడూరు, (జనంసాక్షి):** నర్సంపేట మండలం లక్నెపల్లి లోని బాలాజీ టెక్నో స్కూల్ లో చదువుతున్న గూడూరు మండల కేంద్రానికి చెందిన పాపాని సాక్షిత్ రామ్ 6వ,తరగతిలో ప్రవేశానికి నవోదయ ప్రవేశం కోసం రాసిన పరీక్షలో ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో సాక్షిత్ రామ్ అర్హత సాధించారాని విద్యార్థి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్బంగా బాలాజీ టెక్నో స్కూల్ ఉపాధ్యాయులు అర్హత సాధించిన విద్యార్థులందరిని అభినందించారు. ఈ సందర్బంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ బాలాజీ టెక్నో స్కూల్ లో విద్యార్థులకు యూకేజి,ఎల్ కే జి నుంచి ఉపాధ్యాయులు ఉత్తమమైన విద్యను అందిస్తు, విద్యలో మంచి మెలకువలు నేర్పిస్తున్నారని,విద్యార్థులను చక్కగా తీర్చి దిద్దుతు న్న ఉపాధ్యాయులందరికి ధన్యవాదములు తెలిపారు. విద్య మన భవిష్యత్తుకు పునాది లాంటిదాని,విద్యతోనే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని,రాబోయే రోజు లల్లో ఇంకెన్నో విజయాలు పొందాలని,ప్రవేశ ఫలితాల్లో అర్హత సాధించి నందుకు బాలాజీ టెక్నో స్కూల్ ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట, మార్చి 24 ( జనం సాక్షి ):** సీసీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, ఎల్లాయ్యగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనక మల్లు అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లాయ్యగూడెం గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యం కల్పించడానికి సిసి రోడ్ల పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఉపసర్పంచ్ పానుగంటి కొమురయ్య, వార్డు మెంబర్లు అలువాల స్వరూప, అరికాల సరోజన, పానుగంటి స్వరూప, వంశీ, వీరభద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు భాష బోయిన రమేష్, వెంకటేశ్వర్లు, సర్వేయర్ బిక్షపతి, నూకల ముత్తయ్య, పెద్ద ఐలు మల్లు, రామలింగం, కర్రె రాజకుమార్, బిక్షపతి, చక్రపాణి, మల్టీపర్పస్ వర్కర్లు నరసయ్య, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ డీఎంహెచ్ఓకు ఉత్తమ ప్రతిభా పురస్కారం




**మహబూబాబాద్ బ్యూరో, మార్చి 24(జనం సాక్షి):** ప్రపంచ క్షయ వ్యాధి (టి బి) దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, హైదరాబాద్ వారి చేతుల మీదుగా మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ కి టిబి నియంత్రణ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందచేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, టిబి నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు వినియోగించుకోవాలని, లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టిబి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, నిరంతరంగా మందులు వాడటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. జిల్లాలో టిబి కేసులను గుర్తించడం, సమయానికి చికిత్స అందించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాల్లో వైద్య సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగా ఈ పురస్కారం లభించిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ టిబి పై అపోహలను విడిచిపెట్టి ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్లాస్టిక్ నిషేధంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవగాహన ర్యాలీ




**కాళేశ్వరం , మార్చ్ 25 , ( జనం సాక్షి ).** భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఈ. మాధవి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో రెండవ రోజు పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత మరియు ప్లాస్టిక్ నిషేధం పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలను ప్రజలకు వివరించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. తదుపరి ఆర్థిక అక్షరాస్యతపై సి ఎఫ్ ఎల్ ఓ బాలకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి హాజరయ్యారు. కళాశాల వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు వంగపల్లి పరశురాములు వాలంటీర్లకు ఆర్థిక నిర్వహణ, పొదుపు అలవాట్లు, బ్యాంకింగ్ సేవల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జాతీయ సేవా పథకంలో భాగంగా రెండవ రోజు నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# అవగాహనతోనే క్షయ నిర్మూలనం సాధ్యం

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, మార్చి 24(జనం సాక్షి):** క్షయవ్యాధిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా టీబీ నిర్మూలన అనే థీమ్‌తో జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచుతూ, సమగ్రంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సికేఎం కాలేజ్ జంక్షన్ నుంచి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దేశాయిపేట వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి కావడంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, అందుకే లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన వారికి పరీక్షలు చేసి చికిత్సలు అందించాలని అధికారులను ఆదేశించారు. క్షయ రోగులకు పోషణ అభియాన్ కింద అందాల్సిన ఆర్థిక సహాయాన్ని సమయానికి అందించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో 1263 క్షయ కేసులు నమోదయ్యాయని, ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 298 కేసులు నమోదైనట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల వ్యాధి తగ్గుముఖం పడుతోందని, ఇదే విధంగా కృషి చేస్తే జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చవచ్చని అన్నారు. క్షయ రోగులకు సమయానికి మందులు, అవసరమైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత, రాజు సురేష్, జోషి, బస్వరాజ్ కుమారస్వామి, డాక్టర్ బి. సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి, డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, క్షయ నియంత్రణ సిబ్బంది, జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మేధా నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ సిఎస్ఆర్ నిధులు కేటాయించడం అభినందనీయం

## పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మహాముత్తారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్మార్ట్ తరగతి గదులు, ఆధునికీకరించిన మరుగుదొడ్లు, ఎంఆర్‌సి భవనం, చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆటపరికరాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.
అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అవగాహన కల్పించేందుకు హెచ్ డి ఎఫ్ సి ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్, ఎంఆర్ఐ యంత్రాలను హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిఎస్ఆర్ నిధుల ద్వారా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో సిఎస్ఆర్ నిధుల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, హెచ్‌డిఎఫ్‌సి జోనల్ మేనేజర్ రుణాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారి బాబూరావు, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డా. కుమారస్వామి, తహశీల్దార్ శ్రీనివాస రావు, ఎంపిడిఓ ప్రకాష్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, హెచ్‌డిఎఫ్‌సి ఏరియా మేనేజర్ సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ బాబు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## గంగాపూర్ గ్రామంలో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ ప్రారంభం



**రెబ్బెన, మార్చి 24 (జనంసాక్షి):** రెబ్బెన మండలంలోని గంగాపూర్ గ్రామపంచాయతీలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ గోడం నాగేష్, ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డును బీజేపీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఆదేశాల మేరకు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గంగాపూర్ గ్రామ సర్పంచ్ వెంకటేశం చారి, ఉపసర్పంచ్ ఇస్తారి, 10వ వార్డు సభ్యులు ఇగురపు వినోద్, సంజీవ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ కార్యదర్శి కుందారపు బాలకృష్ణ, బీజేపీ రెబ్బెన మండల అధ్యక్షులు మల్రాజ్ రాంబాబు, పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ, 6వ వార్డు సభ్యులు జాగిరి శ్రీనివాస్, 8వ వార్డు సభ్యులు దుర్గం వెంకట్ రాజేష్, 7వ వార్డు సభ్యులు వడై లక్ష్మి--బిక్కు, నాయకులు ఇగురపు రాజయ్య, కృష్ణ, మల్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ మతోన్మాద ఫాసిజానికి ట్రంప్ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి




**చెన్నారావుపేట, (జనంసాక్షి):** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిజానికి, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువతతో పాటు, ప్రజలందరూ ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం తెల్లవారుజామున కోనాపురం గ్రామంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఆధ్వర్యంలో భారత జాతీయోద్యమ వీరులు కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అడ్డూరి రాజు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని సైతం లెక్కచేయకుండా ప్రాణాలర్పించిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తి దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయిందని గుర్తు చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం భగత్ సింగ్ ఇతర జాతీయోద్యమ వీరుల ఆకాంక్షలకు విరుద్ధంగా హిందూ మతోన్మాద సంస్థలను పెంచి పోషిస్తూ ప్రజల మధ్య కుల,మత విద్వేషాలు రెచ్చగొడుతూ దేశ లౌకిక వ్యవస్థకు, పౌరుల ప్రజాస్వామిక హక్కులకు ప్రమాదకరంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకొని, ఆ దేశ సరుకుల దిగుమతుల పై సుంకాలను పూర్తిగా ఎత్తివేసి దేశ రైతాంగాన్ని నిలువునా ముంచే కుట్రలకు పాల్పడుతున్నదన్నారు. ఎన్ ఫైల్ చీకటి బాగోతం నుండి బయటపడడానికి అమెరికా విధించే అడ్డమైన ఆంక్షలన్నింటికి ప్రధాని నరేంద్ర మోడీ గంగిరెద్దుల తల ఊపుతూ దేశ సార్వభౌ మాధికారాన్ని ట్రంప్ ప్రభుత్వానికి తాకట్టు పెడుతున్నడని మండిపడ్డారు. ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా కొనసాగిస్తున్న దుర్మార్గ పూరిత యుద్ధోన్మాదా హింసత్మక చర్యలను ప్రజలందరూ ఖండించాలని కోరారు. ప్రపంచ దేశాలపై అమెరికా కొనసాగిస్తున్న సామ్రాజ్యవాద యుద్ధోన్మాద దుశ్చర్యలను నిరసించాలని పిలుపునిచ్చారు. దేశంలోని విద్యార్థి, యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట పూర్తితో ఉద్యమించి వారు కలలుగన్న కుల, మత, అసమానతలు లేని సంపూర్ణ సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు బుర్రి కుమారస్వామి, పైస కుమార్, చెరుపెల్లి సాంబయ్య, చిరువూరు రమేష్, వంశీ, అక్షయ్, జగన్, అజయ్, రంజిత్, హర్షవర్ధన్, పాల్గొన్నారు.

## కిసాన్ మేళాకు విశేష స్పందన



బెల్లంపల్లి, (జనంసాక్షి): బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళాకు విశేష స్పందన లభించించింది. కిసాన్ మేళాలో 500 పైగా రైతులు పాల్గొని వివిధ వ్యవసాయ సాంకేతిక అంశాలపై అవగాహన పొందారు. ఈసందర్భంగా పీజేటీయూ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్‌డా ఎం యాకాద్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్డిపిఎస్ పత్తి సాగు, పచ్చి ఎరువుల వినియోగం అంశాలపై ముఖ్య సూచనలు చేశారు. పత్తి సాగు విధానాలు, సమగ్ర కీటక నియంత్రణ పద్ధతులు, యాసంగి వరిలో చలిని ఎదుర్కొనే విధానాలు, అనువైన వరి రకాల గురించి వివరించారు. అనంతరం ఉత్తర తెలంగాణ జోన్ ఏడిఆర్ హరీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ మాట్లాడుతూ యాసంగి సీజన్ కు అనుకూలమైన శనగ, నువ్వుల పంటలపై వివరించారు. ప్రత్యామ్నాయ పంటలైన శనగ, నువ్వులు, ఆవాలు సాగుపై సూచనలు ఇచ్చారు. రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సమాదానాలు ఇచ్చారు. కిసాన్ మేళా సందర్బంగా ప్రైవేట్ కంపెనీలు ఎరువులు, పురుగుల మందులు, వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేయగా రైతులు వాటిని పరిశీలించి సాంకేతిక సమాచారం పొందారు. ప్రగతిశీల రైతులను, ముఖ్య అతిధులను, శాస్త్రవేత్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రసూన, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ప్రధాన శాస్త్రవేత్తలు రామ్ గోపాల్ వర్మ, శ్రీధర్ చౌహాన్, వీరన్న, బి శ్రీనివాస్, ఏడిఏ రాజ నరేందర్, ఏఓ సుద్దాల ప్రేమ్ కుమార్, భారత్ అగ్రి కన్సల్టెన్సీ సీఈఓ వెంకటేష్, ఆర్ఏడబ్ల్యూఈ విద్యార్థులు బాలాజీ కేర్మేరి, రఘోత్తం రెడ్డి, శంకర్, రఘు పటేల్, ఇతర ప్రైవేట్ కంపెనీలు, ఎన్జిఓలు, ప్రగతిశీల రైతులు పాల్గొన్నారు.

## కాంపెల్లి మల్లమ్మ జ్ఞాపకార్థం సాయి భోజన్

**బెల్లంపల్లి, (జనంసాక్షి):** కాంపెల్లి మల్లమ్మ జ్ఞాపకార్థంగా, నెల మాసికం సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంపెల్లి మల్లమ్మ కుటుంబీకుల ఆర్థిక సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు కాంపల్లి శంకర్ – రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అన్నారు.



ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతరాజుల తిరుపతి, జిగురు మాలతి, ఎస్డి జిలాని, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## ఫిన్లాండ్ విద్యా అధ్యయన కమిటీలో జూకల్ ఉపాధ్యాయురాలు ఎంపిక



**చిట్యాల, మర్చి 24 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన జూకల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు మమత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని ప్రిన్సిపల్ కృష్ణ ఒక ప్రకటనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యా విధానాన్ని మరింత మెరుగుపరచడానికి, ఇతర దేశాల్లో అమలులో ఉన్న ఆధునిక విద్యా విధానాలను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన 28 మంది సభ్యుల కమిటీలో ఆమెకు చోటు దక్కడం విశేషం.ఈ కమిటీ భాగంగా మమత యూరోప్‌లోని ఫిన్లాండ్ దేశానికి ఏప్రిల్ నెలలో పర్యటన చేయనున్నారు. ఫిన్లాండ్ విద్యా విధానం ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందిన నేపథ్యంలో, అక్కడి బోధన పద్ధతులు, విద్యార్థి–కేంద్రిత విధానాలు, ఉపాధ్యాయ శిక్షణ విధానాలను సమగ్రంగా అధ్యయనం చేయనున్నారు.తద్వారా, తెలంగాణ రాష్ట్రానికి అనుకూలంగా ఉండే ఉత్తమ విద్యా విధానాలను రూపుదిద్దడంలో ఆమె కీలక పాత్ర పోషించనున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక ఉపాధ్యాయురాలు ఇలాంటి అంతర్జాతీయ స్థాయి కమిటీలో భాగస్వామి కావడం మనందరికీ గర్వకారణం.ఈ సందర్భంగా మమతకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ జూకల్ గ్రామ సర్పంచ్ ఎలగుండ సంధ్య రాణి , ఉప సర్పంచ్ మహమ్మద్ అమీర్ సాహెల్ , జూకల్ గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఆమె ఈ పర్యటన ద్వారా సేకరించే జ్ఞానం మన విద్యా వ్యవస్థ అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన కురుమ సంఘం నాయకులు



**గూడూరు, మార్చి 24 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తర్యా తండా కు చెందిన ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా మంగళవారం కురుమ సంఘం మానుకోట జిల్లా అధ్యక్షులు చీర అశోక్ ఆధ్వర్యంలో కురుమలంతా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి చిత్రపటం వద్ద పూలమాలు వేసి,నివాళులు అర్పించి ,ప్రగాఢ సానుభూతిని తెలిపి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకొన్నారు. పరామర్శించిన వారిలో మంగ చేరాలు,కుండే కిషన్,దూడ మల్లయ్య,కేంచ వెంకటేశ్వర్లు,అన్న వెంకన్న,చీర శ్రీనివాస్,కాలే కుమారస్వామి,కోరే కుమారస్వామి,కోరే దేవేందర్,బండి వెంకన్న ,పోతరాజు రవి కురుమ, పాల్గొన్నారు.

## గ్రామాల్లో సిసి రోడ్ల పనులు ప్రారంభం

కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్

**చెన్నారావుపేట,(జనంసాక్షి):** సీసీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, 16 చింతల తండా గ్రామ సర్పంచ్ బానోతు విక్రమ్, పుల్లయ్యబోడు తండా గ్రామ సర్పంచ్ బద్రిఈర్యా నాయక్ లు అన్నారు. మంగళవారం మండలంలోని పదహారు చింతల తండా, పుల్లయ్య బోడు తండ గ్రామాలలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు మెరుగైన రోడ్ల సౌకర్యం కల్పించడానికి సిసి రోడ్ల పనులను చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్లు ఉమా మోహన్ నాయక్, లావణ్య హనుమ నాయక్, మైబు సింగ్ రాథోడ్, దార రంజిత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్ బండి హరీష్, బాణోత్ రమేష్, మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జోనల్ సిల్వర్ మెడల్ సాధించిన సిద్ధార్థ విద్యార్థి

### అభినందించిన సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి పి.శశాంక్ ప్రతిష్టాత్మకమైన ఎస్ ఓ ఎఫ్ నిర్వహించిన ఇంటర్నేషనల్ కంప్యూటర్ సైన్స్ ఒలంపియాడ్ జనవరి 22న నిర్వహించిన టాలెంట్ పరీక్షలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి జోనల్ సిల్వర్ మెడల్ సాధించాడు. ఇందులో జోనల్ ర్యాంక్ – 2 సాధించడం విశేషం. విద్యార్థి ప్రతిభను గుర్తించిన పరీక్ష నిర్వాహకులు శశాంక్‌కు రూ.2 వేల 500 నగదు బహుమతి, జోనల్ సిల్వర్ మెడల్, సర్టిఫికేట్లు ప్రదానం చేయడం జరిగింది.అలాగే పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఉంద్రాతి ప్రగతి ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది .ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు మేడి రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లంబడితండా స్కూల్ రోడ్డు శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు




**బెల్లంపల్లి, మార్చ్ 24, (జనంసాక్షి):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని నేషనల్ సర్వీస్ స్కీంలో భాగంగా చేపట్టిన ఏడు రోజుల వేసవి ప్రత్యేక శిబిరంలో రెండవ రోజు మంగళవారం లంబడితండా ఎంపీపీఎస్ స్కూల్ రోడ్డును వాలంటీర్లు, అధ్యాపకులు కలిసి శుభ్రం చేశారని ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఎంఏ రేష్మ, గజెల్లి మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్, ఉప సర్పంచ్ రంగ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి శిరీష, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎంఏ రేష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.ఏకాంబరం, అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ, వంశీకృష్ణ, సునీల్ కుమార్ హాజర య్యారు. స్థానిక ఎంపీపీఎస్ పాఠశాల ముందు నుంచి ప్రధాన రహదారికి వెళ్ళు మూలమలుపు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ళ చెట్లను, కొమ్మలను తొలగించారు. రోడ్లను ఊడ్చి శుభ్రపరిచారు. తొలగించిన చెత్తను, పిచ్చి కొమ్మలను ముళ్ళ చెట్లను, పంచాయతీ ట్రాక్టర్ ద్వారా తరలించి ఊరి అవతల పారబోశారు.

**– విద్యుత్ ప్రమాదాలపై అవగాహన.**

ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఏఈ మనోహర్ ప్రత్యేక అతిథిగా హాజరై విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత ఎండాకాలం సీజన్లో విద్యుత్ వినియోగం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వర్షాకాలంలో కరెంటు వాడకం విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని గుర్తు చేశారు. విద్యార్థులు ఈ విషయా లపై అవగాహన కలిగి ఉండి వారి యొక్క తల్లిదండ్రులను, కుటుంబాలను జాగృతం చేయ వలసిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు జావిద్, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**మంగపేట మార్చి 24 (జనంసాక్షి):** వేసవికాలం యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఓవర్ లోడ్, లోవోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు ఏటూర్ నాగారం ఏడి ఉమా రావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కోమటిపల్లి క్రాస్ వద్ద మండల ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా నూతన హై వోల్టేజ్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏడిఈ ఉమారావు, స్థానిక సబ్ ఇంజనీర్ వెంకటేష్, లైన్ ఇన్స్పెక్టర్ మధు, లైన్మెన్ ఉదయ్, ఏఎల్ఎం నటరాజ్, ఈబిడి నరేష్, స్పాట్ బిల్డర్ మహేష్‌లు పాల్గొన్నారు.

## బాధితుడికి ఫోన్ అప్పగింత




**మంగపేట (జనంసాక్షి):** ఇటీవల బయ్యారం మండలం, మహబూబాబాద్ జిల్లాకు కొత్తపేట గ్రామానికి చెందిన నరసింగుల అనిల్ తన ఫోన్ ను పోగొట్టుకోగా మంగళవారం మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో బాధితుడు అనిల్ కు తిరిగి ఫోన్ ను అప్పగించినట్లు ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు. అనంతరం స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సుక్కయ్య బాధితులు అనిల్ కు అందజేశారు. నరసింగుల అనిల్ 20 జనవరి 2026 న తన ఫోన్ పోగొట్టుకున్నట్లు సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఆ విభాగపు కానిస్టేబుల్ ఎం. సురేష్ ట్రాకింగ్ చేసి బాధితులకు మంగళవారం ఫోన్ ను అప్పగించడం జరిగింది. బాధితులు ఎవరైనా తమ ఫోన్ లను పోగొట్టుకున్నట్లయితే వెంటనే సిఈఐఆర్ ఆన్లైన్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని వారు సూచించారు.

## ప్రభుత్వ భవనాల స్థలాలు

### అక్రమిస్తే ఊరుకోం

**త్వరలో నోటీసులు జారీ**




**కౌటాల (జనంసాక్షి):** ప్రభుత్వ భవనాలు కూల్చి అక్రమ నిర్మాణాలు చేపడితే ఊరుకునేది లేదని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. మండలంలోని ముత్తంపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భవనాల స్థలాలు అక్రమణకు గురి అవుతున్నాయని గ్రామస్తుల పిర్యాదు మేరకు మంగళవారం రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. ప్రయాణికుల కోసం నిర్మించిన బస్టాండ్, వాటర్ షెడ్, అంగన్వాడీ స్థలాలను సర్వే చేసి ప్రభుత్వ చెక్కుల ప్రకారం ఉండవలసిన స్థలము కబ్జా కు గురి అయినట్టు అధికారులు గుర్తించారు. త్వరలోనే వారికి నోటీసులు అందిస్తామని, ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించేది లేదని ఎం సి తెలిపారు. బస్టాండ్ కు 4గంటల స్థలం కేటాయించి గతంలో నిర్మాణం చేపట్టారు, ప్రస్తుతం మోకా మీద గుంట పావు మాత్రమే ఉందని, వాటర్ షెడ్ కోసం 2గుంటల స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టగా,వాటర్ షెడ్ ను కూల్చి వేసి అక్రమ నిర్మాణం చేపట్టారని, అంగన్వాడీ భవనం కు 2గుంటలు కేటాయించగా ప్రస్తుతం 1గుంట మాత్రమే ఉన్నట్టు గుర్తించారు. సర్వేయర్, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘనపూర్, మార్చి 24 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగ ళవారం పుర స్కరించుకొని దేవాలయ ఈవో లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారికి అష్ట దళ పాద పద్మారా ధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు– కిరణ్మయి దంప తులు 516రూపాయలు చెల్లించి అష్టదళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపించుకు న్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కార్యని ర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలిసభ్యులు వేముల వెంకటేశ్వర్లు,గణగోని రమే శ్,సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచా ర్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బం ది విశాల్, రాజశేఖర్,మహేష్,కృష్ణ , మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## కనుకదుర్గ మాత ఆలయమునకు 25,000

### విరాళం ఇచ్చిన గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల ఘణపురం, (జనంసాక్షి):** లింగాల ఘణపురం మండలం సిరిపురం గ్రామ కనుకదుర్గ మాత ఆలయమునకు 25,000 విరాళంను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి అందజేశారు. మంగళవారం హైదరాబాద్ లోని గుడి వంశీధర్ రెడ్డి వ్యక్తిగత అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా లింగాలఘనపురం మండలం సిరిపురం గ్రామ సర్పంచ్ చిటకోరు సంపత్ మరియు గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు గ్రామంలోని శ్రీ కనుకదుర్గ మాత ఆలయ నిర్మాణ పనులకు గాను 25,000/– రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాక్స్ మాజీ డైరెక్టర్ వేముల కృష్ణారెడ్డి , జీడికల్ దేవస్థానం మాజీ చైర్మన్ సానికే మధు, బంద్రు బీరయ్య, బర్ల కిషోర్ ఉన్నారు.

జనంసాక్షి

# ప్రభుత్వ భూమిలో తాటి చెట్ల తొలగింపు..

- కులవృత్తిని భూస్థాపితం చేస్తున్న గౌడ కులస్తులు..
- ప్రభుత్వ జీవనోపాధి కోసం అందించిన భూమిని అమ్మకానికి పెట్టిన గౌడ కులస్తులు..



హనుమకొండ ప్రతినిధి మార్చి 24 (జనం సాక్షి) : నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలో గౌడ కులస్తులే జీవనోపాధి కోసం గత ప్రభుత్వం చర్లపల్లి గ్రామ శివారులో కొనుగోలు చేసి గీతా కార్మికులకు 65 సర్వే నెంబరు సుమారు రెండు ఎకరాల 20 గుంటలు ఇచ్చిన భూమిని గౌడ కులస్తులే భూస్థాపితం చేయడానికి అట్టి భూమిలో ఉన్న తాడి చెట్లు ఎలాంటి అధికారుల అనుమతులు లేకుండా కులవృత్తిని భూస్థాపి గౌడ కులస్తులే తాడిచెట్లు తొలగించడం జరిగింది. తాడిచెట్లు తొలగించి అట్టి భూమిని అమ్మకానికి పెడుతున్నారని అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన పలువురు లికిత పూర్వకంగా నడి కూడ తహసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. అదే కాకుండా వాట్సఅప్ ద్వారా సంబంధిత ఎక్సైజ్ అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం అందడం జరిగింది

నడి కూడ తహసిల్దార్ ను వివరణ కోరగా. . మండలంలోని చర్లపల్లి గ్రామం శివారులో ప్రభుత్వం గౌడ కులస్తుల జీవనోపాధి కోసం గౌడ కులస్తులకు గత ప్రభుత్వం కొనుగోలు చేసి ఇచ్చిన భూమిలో తాటి చెట్లు తొలగించారని గ్రామానికి చెందిన ఒకరు ఫిర్యాదు చేయడం జరిగిందని అట్టి ఫిర్యాదు పై విచారణ చేపట్టడం జరుగుతుందని తహసిల్దార్ రాణి తెలియజేశారు.

# పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి

ఫోటోలను తనకు పంపించాలని సూచించారు. అదనంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతూ పచ్చదనం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వెళ్లే రోడ్డు నిర్మాణం ఇంకా పూర్తికాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు, విద్యుత్ పనులను వెంటనే ప్రారంభించి, బుధవారం నుండి పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంచినీటి సరఫరా విషయమై మిషన్ భగీరథ అధికారులు పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ 10వ తరగతి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. హాలో స్టూడెంట్స్... ఎలా ఉన్నారు? ఇప్పటి వరకు ఎన్ని పరీక్షలు వ్రాసారు? ఎలా వ్రాసారు? ఇంకా ఎన్ని పరీక్షలు మిగిలి ఉన్నాయి? అని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలను కూడా విజయవంతంగా పూర్తి చేయాలని, బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ప్రకాష్, సర్పంచ్ బాబు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ల్యాబ్ టెక్నీషియన్ ను, మందుల గదిని పరిశీలించి అన్ని రకాల మందులను సమకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ఓపి సేవల రోగుల సంఖ్యను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ డాక్టర్ అనూష పి హెచ్ ఎన్ లక్ష్మి శ్యామల జంపయ్య నీరజ శివాని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు

చికిత్స కాలం వరకు అందించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గిన, తుమ్మిన క్షయ క్రిములు బయటకు వస్తాయని, మాస్క్ ధరించినట్లయితే నియంత్రించవచ్చని, సాధ్యమైనంత వరకు గాలి, వెలుతురు ఉన్న ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. జిల్లాలో 759 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతుందని, పోషకాహారం కోసం డి బి టి ద్వారా 150 మంది రోగులకు 6 వేల రూపాయల చొప్పున పోషకాహారం కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలలో వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను తొందరగా గుర్తించడం, సమయానికి మందులు అందించడం జరుగుతుందని, జిల్లాలోని రోగులకు పోషకాహారం అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధి రహిత జిల్లాగా మంచి ర్యాలను తీర్చిదిద్దుదామని తెలిపారు. అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పొన్నారం గ్రామం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ తో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించి నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా వివరించాలని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవి అయినందున సకాలంలో నీటిని అందించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, వైద్యాధికారులు డా. అరుణ శ్రీ, డా. రమేష్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సి పి ఓ లు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నాశమ్మకు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ నివాళి



స్టేషన్ ఘన్పూర్, మార్చి 24 ( జనం సాక్షి) : ఇన్నాశమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా కుమారుడు, యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ మంగళవారం రోజున మృతురాలి ఇంటికి వెళ్లి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించా రు. స్టేషన్ ఘనపూర్ విచారణ గురువు ఫాదర్ ఆగస్టీన్ రెడ్డి తల్లి ఇన్నాశమ్మ ఇటీవల మరణించి న విషయం తెలుసుకొని స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ వారి స్వగృహమైన షాద్నగర్ లో మృతురా లి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట వరంగల్ మేత్ర సేన ఇంచార్జ్ రెఫెరల్ ఫాదర్ విజయపాల్ రెడ్డి ఫాథర్ ప్రతాప్, జనగామ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, పెద్ద సంఘులు చింత శ్రీను, సింగపురం రాజయ్య, రాజకుమార్ గారు, చంద్రమౌళి , మారేపల్లి ప్రసాద్ , ఆకారపు అశోక్ , తరున్, సులోచన , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## తాగి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష,జరిమానా



**చిట్యాల, మార్చి 24( జనం సాక్షి):**చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి మంగళవారం జయశంకర్ భూపాలపల్లి ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ జడ్జి దిలీప్ నాయక్ రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. కనపర్తి గ్రామానికి చెందిన మునిగాల రమేష్ (45)చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అనంతరం వారికి బ్రీత్ అనలైజర్ పరీక్షలో ఆల్కహాల్ రీడింగ్ 550 ఎంజీ/100ఎంఎల్గా నమోదైంది.నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరుపరచగా, మోటార్ వాహనాల చట్టం (ఎంవీ యాక్ట్) సెక్షన్ 185(ఏ), 130/177 కింద నేరం నిరూపితమైంది. దీంతో న్యాయమూర్తి నిందితుడికి 2 రోజుల సాధారణ జైలు శిక్ష,రూ. 2,100/- నగదు జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సతీష్ హెచ్చరించారు.

# మహిళల భద్రతపై టి -సేఫ్ యాప్ గురించి అవగాహన




**వరంగల్ ఈస్ట్, మార్చి 24 (జనం సాక్షి) :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సీఐ కే. సుజాత అన్నారు. వరంగల్ లోని ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో దాదాపు 200మంది విద్యార్థినిలతో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీమ్ సీఐ కే.సుజాత గారు మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై,అవగహన కలిగివుండాలని మరియు మహిళలు ఒంటరిగా తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీ-సేఫ్ ఆప్ ను ఉపయోగించుకోవాలని, టీ-సేఫ్ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్టైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాటినం జూబ్లీ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ ఎస్ ఐ యాదగిరి, కానిస్టేబుల్ ఎండీ.ఇమ్రాన్ ఖాన్, కే.వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో మట్టిరోడ్లకు మారిన రూపురేకలు



**పెంచికల్ పేట్ మార్చి 24 (జనంసాక్షి) :** పెంచికల్ పేట్ మండలంలోని, ఎల్లుర్ గ్రామ పంచా యతిలోని, కొత్తగూ డలో, మంగళ వారం రోజున, నూతనంగా చేపట్టిన, సిసి, రోడ్డు పనులను, , సర్పంచ్, చెప్పిడే. రవీందర్,ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధియే తమ లక్ష్య మని, అయన అన్నారు. ఎన్. ఆర్ ఈజీ ఎస్, పథకంకింద, మంజూరైనా 10,లక్షల రూపాయలతో, సీసి రోడ్డు వేయడం జరిందని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో, బీజేపీ మండల అధ్యక్షులు, కుకూడే. రాజేష్, అరేకుల సంఘం తాలూకా అధ్యక్షులు, చెప్పిడే. సత్యనారాయణ,ఉపసర్పంచ్, దుర్గం. నారాయణ, నాయకులు, సిర్పూర్. భీమయ్య, దుర్గం. శోభన్, కుకూడే. వెంకన్న, బాల్నే. సత్యనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్సిసి అధికారులకు మేధో సదస్సు నిర్వహణ

**వరంగల్ ఎంజీఎం, మార్చి 24(జనంసాక్షి):** స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఆడిటోరియంలో ఉమ్మడివరంగల్ మరియు ఉమ్మడి ఖమ్మం ఎన్సిసి వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో అసోసియేట్ ఎన్సిసి అధికారులకు మేధో సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాల్కర్ వీరు చక్ర, పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సు 250 పై చిలుకు అధికారులు ఈ ప్రత్యేక సదస్సులో కార్గిల్ యుద్ధంలో టైగర్ హిల్స్ పై జాతీయ జెండా నెగిరేసిన ఆర్మీ ఉన్నతాధికారి మరియు వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాకర్ వీర్ చక్ర మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ, ఉద్యోగ అవకాశాలు, ఎంపిక విధానం, రెండవ ఆర్మీ ఉపదలం ద్వారా ఆర్థిక సహాయం, కళాశాలలో ,పాఠశాలల స్థాయిలో శిక్షణ పద్ధతులపై కమాండింగ్ అధికారుల చేత ప్రత్యేక శిక్షణను నిర్వహించారు. భారత ఆర్మీలో ప్రవేశాలు పొందడానికి ఎన్సిసి ఒక



రాజబాటని యూనిఫామ్ ఆర్గనైజేషన్లో జాయిన్ కావడానికి గ్రౌండ్ లెవెల్ లో అసోసియేట్ ఎన్సిసి అధికారులు ముఖ్యపాత్ర నిర్వహించాలని,పటిష్టమైన దేశ రక్షణ కోసం ఎన్సిసి క్యాడేట్స్ను సిద్ధం చేసి వారిలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి కృషి చేయాలని దేశభక్తి కలిగిన పౌరులకు తయారుచేయడానికి గురువులుగా మీరు బాధ్యత నిర్వహించాలని, శిక్షణాధికారులకు గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాకర్ వీర్ చక్ర తెలిపారు. 2026 జనవరిలో వరంగల్ గ్రూప్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ఎక్కువ మందిని ఢిల్లీ కవాతులో పాల్గొన్న ఏకైక వరంగల్ గ్రూపు క్యాడేట్స్ను ఘనంగా బహుమతుల ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమంలో వివిధ బెటాలియన్ల కమాండింగ్ అధికారులు ప్రత్యేక అంశాలపై పవర్ పాయింట్ స్టేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, లెఫ్టినెంట్ డాక్టర్ ఎస్ స్వామి, ఫ్లయింగ్ ఆఫీసర్ సందీప్, ఫ్లయింగ్ ఆఫీసర్ ప్రసాద్, లెఫ్టినెంట్ ఓంకార్, లెఫ్టినెంట్ సబిత, కెప్టెన్ రణధీర్, మునిజందర్ రెడ్డి, చీప్ ఆఫీసర్ రవీందర్, రాజమాణిక్యం,మరియు పదవ తెలంగాణ బెటాలియన్, ఎనిమిదవ గర్ల్స్ బెటాలియన్, నాల్గవ ఎయిర్ ఫోర్స్ బెటాలియన్, ఒకటవ టెక్నికల్ సిటిఆర్ బెటాలియన్, 11వ బెటాలియన్ ఖమ్మం అసోసియేట్ ఎన్సిసి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు, డ్రైనేజ్‌లపై సమగ్ర పరిశీలన

నిర్మల్ రూరల్, మార్చి24(,జనంసాక్షి) నిర్మల్ పట్టణంలోని వార్డ్ నెం.24 పరిధిలోని గాంధీచౌక్, కాల్వగడ్డ, సోమవార్ పేట్ ప్రాంతాల్లో ధ్వంసమైన రోడ్లు, మురికి కాల్వలను స్థానిక కౌన్సిలర్ ఒడిసెల లక్ష్మీ,అర్జున్ లు మంగళవారం మున్సిపల్ అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, అత్యవసరంగా మరమ్మతులు చేపట్టాల్సిన ప్రాంతాలను గుర్తించారు. అలాగే కొత్తగా నిర్మించాల్సిన సీసీ రోడ్లు, డ్రైనేజ్‌లకు సంబంధించిన వివరాలను సేకరించి, అధికారులతో కలిసి సమగ్ర నివేదికను రూపొందించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు నీటి పారుదల వ్యవస్థను మెరుగు పర్చడం అత్యవసరమని అభిప్రాయపడ్డారు.

## పోక్సో కేసులో నిందితుడు అరెస్ట్



**మహబూబాబాద్ బ్యూరో, మార్చి 24(జనం సాక్షి) :** బాలికను పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి లోబరుచుకుని, గర్భవతిని చేసిన నిందితున్ని మహబూబాబాద్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ కంకర బోడ్ చెందిన నిందితుడు మహమ్మద్ మౌలానా స్థానికంగా ఫోటో స్టూడియోలో పనిచేస్తున్నాడు. ఫోటో కోసం వచ్చిన బాలికకు మాయ మాటలు చెప్పి లోబరుచుకొని, సంవత్సర కాలంగా రిలేషన్‌షిప్ కొనసాగిస్తున్నాడు. బాలిక తీరుపై మార్పును గమనించిన తల్లిదండ్రులు కూతురిని నిలదీయడంతో అసలు విషయం చెప్పింది. దీంతో తల్లిదండ్రులు తమ బిడ్డకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించాగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టి, మంగళవారం నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినామని తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 24 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో, కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని, మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలు తీరును పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని, ఇసుక కొరత లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. వీధి దీపాలు పగలు వెలుగకుండా అధికారులు పర్యవేక్షించాలని, విద్యుత్తును దుర్వినియోగం చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జ్యోత్స్న, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో రైతు భరోసాను విడుదల చేయాలి

**తెలంగాణ రైతు సంఘం డిమాండ్**



**బచ్చన్నపేట మార్చి 24 ( జనం సాక్షి):** ఒకేసారి రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వెయ్యాలని ఐకెపి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపాలని తెలంగాణ రైతు సంఘం బచ్చన్నపేట మండల అధ్యక్ష కార్యదర్శులు ఎడబోయిన రవీందర్ రెడ్డి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. మంగళవారం పలు రైతు డిమాండ్లతో కూడినటువంటి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదలవారీగా కాకుండా ఏకకాలంలో నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలో వెయ్యాలని మండలంలో వెంటనే ఐకెపి సెంటర్లను ప్రారంభించాలని మండలంలో రైతులు ఆరుగాలం కష్టపడి వేసిన వరి పంట చేతికొచ్చే సమయంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావులలో నీరు లేక వరి పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని వెంటనే దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపి రైతులకు సాగునీరు అందించాలని విద్యుత్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని గిట్టుబాటు ధరల గ్యారెంటీ చట్టం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం అమరికతో వాణిజ్య ఒప్పందాన్ని చేసుకున్న దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు రావుల రవీందర్ రెడ్డి.తాడెం రాములు. బైరగొని బలరాములు. రామగళ్ళ అశోక్. చక్రం సులోచన. తాడూరి వెంకటమ్మ. గుండ రవి. కుడుదుల నరసయ్య. బాలరాజు. చొక్కం యాదగిరి తదితరులు పాల్గొన్నారు



## జాతి సంరక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి**

**ఖానాపూర్ మార్చ్ 24 (జనం సాక్షి) :** హిందూ జాతి సంరక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి పిలుపునిచ్చారు. మంగళవారం బజరంగ్దళ్ ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయ యాత్రలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హిందువులు ప్రభుత్వానికి వివిధ పన్నుల రూపంలో చెల్లిస్తున్న చెల్లింపులను ముస్లిం మతస్తులకు తోఫాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పంచి పెడుతుందని ఆమె ఆరోపించారు. ప్రతి ఒక్కరు సంఘటితం కావాలని జాతి సంరక్షణకు పాటుపడాలని అన్నారు. అల్ప సంఖ్యాకుల ముందు అధిక సంఖ్యకులు జాతి సంరక్షణ కోసం పడుతున్న పాట్లు అన్నీ ఇన్ని కామన్నారు. ఐక్యంగా ఉన్నప్పుడే బలం చేకూరుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణ పొలిమేరలోని జంగల్ హనుమాన్ ఆలయం నుండి ఆరంభమైన వీర హనుమాన్ విజయ యాత్ర ప్రధాన దారి పొడవున శ్రీరామ్ నగర్ లోని శ్రీ రామ మందిరం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారతీయ మందిర ప్రబంధక పరిషత్ అధ్యక్షుడు మూసాపేట రామరాజు, ఎన్ ఆర్ ఐ ఓమన్ తెలంగాణ సమితి కన్వీనర్ గుండేటి గణేష్ లతోపాటు వందలాదిగా శ్రీ వీరాంజనేయ మాలధారులు, భక్తులు పాల్గొన్నారు. ఈ వీర హనుమాన్ విజయ యాత్ర ఎ ఎస్పీ సాయి కిరణ్ పర్యవేక్షణలో సిఐ అజయ్ కుమార్ సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## బాల బాలల భద్రతపై అందరూ బాధ్యత వహించాలి

**ఇంచార్జ్ ఎంపీడీవో మమత**



**గోవిందరావుపేట (జనం సాక్షి) :** పిల్లల హక్కులు బాలల భద్రతపై అందరూ బాధ్యత వహించాలని ఇన్చార్జి ఎంపీడీవో మమతా అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులందరూ హాజరై, పిల్లల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎంపీడీవో మమత మాట్లాడుతూ, పిల్లలకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో విసిపిసి విలేజి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలనలను బలోపేతం చేస్తే సమస్యలు చాలా వరకు తగ్గుతాయని తెలిపారు. అందుకోసం ప్రతి నెల విసిపిసి సమావేశాలను నిర్వహించాలని, పిల్లలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే, 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) మరియు 112 నంబర్లకు ఫోన్ చేస్తే పిల్లల సమస్యలు పరిష్కారమవుతాయని, ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ లేబర్, బడి మానేసిన పిల్లలు (డ్రాప్ అవుట్ చిల్డ్రన్) వంటి సమస్యలపై చర్చించి, ప్రతి పిల్లవాడు పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిడిపిఓ, ఎస్ ఐ, ఎంఈఓ, సూపర్వైజర్లు, డిసిపియు నుండి జ్యోతి, చైల్డ్ హెల్పర్ సూపర్వైజర్ విక్రమ్, హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్వైజర్, ప్రథమ్ ఎన్జీవో నుండి అనిల్, కిషోర బాల బాలికలు పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతి పనులు వేగవంతం చేయాలి

**వరంగల్ ఎంజీఎం,మార్చి 24(జనంసాక్షి):** “99 రోజుల ప్రజాపాలన – పట్టణ ప్రగతి ప్రణాళిక”లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మంగళవారం తన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బల్దియాలోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నిర్దేశిత లక్ష్యాలను ముఖ్యంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ శుభ్రత, చెత్త తొలగింపు పనులను సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరాను నిరంతరం అందుబాటులో ఉంచాలని, నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనులు



పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రతిరోజూ వివరాలను సేకరించి సమీక్షించేందుకు రోజువారీ నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మేయర్ గుండు సుధారాణి తెలిపారు.



## ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులపై కలెక్టర్ సమీక్ష..

**హనుమకొండ ప్రతినిధి మార్చి 24 (జనం సాక్షి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన వివిధ పనులు, వాటి పురోగతిపై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఉపాధి హామీ పనులు, బిల్లుల చెల్లింపు, తదితర అంశాలను గురించి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష చేశారు. ఉపాధి హామీ పనుల వ్యయం సంబంధించి కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డివో మేన శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ సైదుల్ రెడ్డి, డీఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

**కాసిపేట మార్చి 24 (జనం సాక్షి) :** జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణను ఘనంగా సన్మానించారు. మంగళవారం ధర్మ రావు పేట గ్రామంలో మండలంలోని, 10 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా పూలమాలలు శాలువాలతో సత్కారిచారు . వేముల కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, సురేఖమ్మ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, అదాని సిమెంట్ యూనియన్ అధ్యక్షులు కొక్కిరాల సత్యపాలరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్వతి మల్లేష్, మెరుగు శంకర్, ఎంబడి కిషన్, జాడి శంకరయ్య, గాండ్ల సునీల్, ఆడే శంకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## భూ సేకరణలో అభ్యంతరాలుంటే తెలపాలి

**హనుమకొండ జిల్లా ఆర్డిఓ రమేష్ రాథోడ్...**

**భీమదేవరపల్లి, మార్చి 24 (జనం సాక్షి) :** గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో భాగంగా అవార్డు విచారణ మంగళవారం భీమదేవరపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోయిన రైతులు తమ అభ్యంతరాలు, సమస్యలు అధికారులకు వివరించారు. మల్లారం,ముత్తారం, ముల్కనూర్ గ్రామాలకు చెందిన రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పరిహారం,అవార్డు వివరాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.భూ సేకరణలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తప్పకుండా తెలియజేయాలని హనుమకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్ సూచించారు.రైతులకు సరైన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని, వారి సమస్యలను సమగ్రంగా పరిశీలించి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.తహశీల్దార్ బి.రాజేష్ మాట్లాడుతూ పరిహారం మొత్తాలు నేరుగా



బ్యాంకు ఖాతాల్లో జమ కావాలంటే రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, పట్టా పాస్‌బుక్ ప్రతులను సమర్పించాలని సూచించారు. రైతులు తమ సమస్యలను అధికారులకు తెలియజేయగా వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ చైతన్య,నయాబ్ తహసీల్దార్ సూర్య నాయక్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బి.శ్రీధర్, ఎన్. రాజు, కంప్యూటర్ ఆపరేటర్ సాయి,తాహశీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కొప్పూరు గ్రామాభివృద్ధి స్థలంపై హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**భీమదేవరపల్లి, మార్చి 24(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామాభివృద్ధి కోసం కేటాయించిన భూమిపై తలెత్తిన వివాదం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. ఈ ఘటనతో గ్రామ ప్రజలు ఒక్కటై స్పందించడం గమనార్హం. సమాచారం ప్రకారం, 2005లో ప్రభుత్వం ఈ భూమిని స్వాధీనం చేసుకుని నిరుపేద కుటుంబాలకు గుంట చొప్పున పట్టాలు పంపిణీ చేసింది. అయితే ఇటీవల ఈ స్థలంపై ఇరు వర్గాల మధ్య వివాదం చెలరేగి ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మార్వో స్థలాన్ని పరిశీలించి కీలక ప్రకటన చేశారు. సంబంధిత భూమి గ్రామాభివృద్ధి కోసం కేటాయించబడిందని, ఎవరికి వ్యక్తిగత హక్కులు లేవని స్పష్టం చేశారు. ఎవరైనా ఆక్రమణకు ప్రయత్నిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక గ్రామ పంచాయతీ అధికారులు స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయగా, గ్రామ ప్రజలు కూడా అధికారుల నిర్ణయానికి మద్దతు తెలిపారు. గ్రామాభివృద్ధి పనులకు ఈ భూమిని వినియోగించాలని వారు కోరుతున్నారు.

ఈ అంశంపై టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి స్పందిస్తూ, పూర్తి వివరాలు సేకరించి అధికారులతో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారానికి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి ప్రభుత్వ భూములలో ఎవరైనా ఇకనుంచి అక్రమ ఆక్రమణలను అరికట్టేందుకు వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని, వివాదాలను చట్టపరమైన మార్గంలోనే పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తూముల చిరంజీవి, బాకీ కొమ్ముల రవీందర్,తూముల మొగిలి, గడిపే వీరస్వామి,కొమ్ముల నాగేష్, గడిపే రమేష్, కొమ్ముల చంద్రమౌళి,తూముల సంపత్, సుంచు శ్రీధర్, గడిపే రమేష్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు

- **ఎమ్మెల్యే మాధవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన టీఎన్జీవో నాయకులు**

**వరంగల్ ఎంజీఎం (జనంసాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని (ఈ హెచ్ ఎస్) ప్రారంభిస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క ప్రకటించినందుకుగాను, అలాగే ఇటీవల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విధులలో చేరిన టీఎన్జీవో వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి, ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాధవరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. రామ్ కిషన్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు 421 ఎంప్యానెల్ ప్రైవేటు హాస్పిటల్లో 1,998 వ్యాధులకు చికిత్స పొందవచ్చని తెలిపారనీ. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందించేందుకు ప్రభుత్వం 22 కోట్లు విడుదల చేసినందుకు గాను ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వారన్నారు. పదోనఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ,టీఎన్జీవో వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్ ,రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు ,జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, తాలూకా అధ్యక్షులు కడారి సురేష్ రెడ్డి కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాంబయ్య కార్యదర్శి భాను ప్రకాష్ టీఎన్జీవో జిల్లా నాయకులు ఆనందరావు నాగేశ్వరరావు , కుమారస్వామి, శ్రీనివాస్, ఆనంద్, కిషననాయక్ ,రమాదేవి ,వంశీ,చిరంజీవి ,వివిధ డిపార్ట్మెంట్ ఫోరం నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్లలో వేగం పెంచండి



**వరంగల్ ఎంజీఎం, మార్చి 24(జనంసాక్షి):** క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్లలో వేగం పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు.మంగళవారం నగర పరిధిలోని 54 వ డివిజన్ పరిధి కే యు సి రోడ్ సమీపం లో కలెక్టర్/ కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి పన్ను వసూళ్ల తీరును పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యక్షం గా పన్నుల వసూళ్ల విధానాన్ని పరిశీలించి సూచనలు చేస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపుకు దశ కు చేరుకుంటున్న ప్రస్తుత తరుణంలో పన్నుల లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం నగరం లోని ప్రతి గృహానికి వెళ్లి ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లను చేపట్టాలని అన్నారు.అనంతరం గృహ వినియోగదారుడు చెల్లించిన పన్ను సంబంధ రసీదును కలెక్టర్ చెల్లింపుదారునికి అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఐ నరేష్, వార్డు ఆఫీసర్ జెస్సీ, ప్రియదర్శిని, బిల్ కలెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.